# 486 మంది దళితుల్లో వెలుగులు

### సిల్ట్ కార్టింగ్ వాహనాలతో ఉపాధి

### ఒక్కో వాహనంపై రూ. 90వేలకు పైగా ఆదాయం

### దళిత బంధులో సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందజేసిన మంత్రి కేటీఆర్

### దళితుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి



సిల్ట్ కార్టింగ్ వాహనాలను అందజేసిన అనంతరం సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యేలు

సిటీబ్యూరో, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ): స్వాతంత్ర్యం వచ్చిన 76 ఏండ్లలో దళితుల ఉద్ధరణకు, అభ్యున్నతికి పాటుపడిన ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్ అని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఇది పరిపాలన దక్షత కలిగిన ఆయనలాంటి నాయకుల వల్లే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దళిత కుటుంబాలకు లబ్ధిచేకూర్చడంతో పాటు నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడానికి ఈ మురుగు వ్యర్థాల రవాణా (సిల్ట్ కార్టింగ్) వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చామని మంత్రి కేటీఆర్ తెలిపారు. హుస్సేన్‌సాగర్ తీరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన సోమవారం సిల్ట్ కార్టింగ్ వాహనాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. మహాత్ముడు చూపిన బాటలో కుల, మతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. తర్వాత రాష్ట్రంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా పరిపాలన సాగిస్తున్నారని మంత్రి కేటీఆర్ చెప్పారు.

#### 486 మందికి ప్రత్యక్ష ఉపాధి

స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ తన దార్శనికత, ముందు చూపుతో ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారని, అందులో దళితబంధు విప్లవాత్మకమైనదని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. జలమండలి పరిధిలో పనిచేసేందుకు 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలను దళితులకు అందించామని, దీని వల్ల ఒక్కో వాహనానికి ముగ్గురు చొప్పున 486 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని మంత్రి తెలిపారు. ప్రతి వాహనానికి జలమండలి పని కల్పిస్తుందని, డ్రైవర్, నిర్వహణ, సిబ్బంది ఖర్చులను సైతం జలమండలే చెల్లిస్తుందని వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని మానవ ప్రయత్నాలకు తోడుగా యంత్రాల వినియోగాన్ని పెంచామని మంత్రి కేటీఆర్ వివరించారు.

#### నేటి నుంచి అందుబాటులోకి

నాలుగు జిల్లాలకు చెందిన 162 వాహనాల్లో హైదరాబాద్‌కి సంబంధించి 88 వాహనాలు మంగళవారం నుంచే అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. ఏయే సెక్షన్, ఏరియాలో పనిచేయాలో జలమండలి అధికారులు లబ్ధిదారులకు తెలిపారని చెప్పారు. మిగతా జిల్లాల వాహనాలు త్వరలోనే అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, జలమండలి ఈడీ డాక్టర్ ఎం. సత్యనారాయణ, ఇతర డైరెక్టర్లు , అధికారులు పాల్గొన్నారు.

#### సిల్ట్ కార్టింగ్ వాహనాల వివరాలు

| జిల్లా | వాహనాల సంఖ్య | ఖర్చు (రూ.కోట్లలో) |
|---|---|---|
| హైదరాబాద్ | 88 | 8.80 |
| రంగారెడ్డి | 35 | 3.50 |
| మేడ్చల్-మల్కాజ్‌గిరి | 37 | 3.70 |
| సంగారెడ్డి | 2 | 0.20 |
| | 162 | 16.20 |

#### హైదరాబాద్ జిల్లా

| నియోజకవర్గం | కేటాయించిన వాహనాలు |
|---|---|
| అంబర్‌పేట | 5 |
| బహదూర్‌పుర | 5 |
| చాంద్రాయణగుట్ట | 8 |
| చార్మినార్ | 5 |
| గోషామహల్ | 7 |
| జూబ్లీహిల్స్ | 6 |
| కార్వాన్ | 7 |
| ఖైరతాబాద్ | 7 |
| మలక్‌పేట | 7 |
| ముషీరాబాద్ | 6 |
| నాంపల్లి | 7 |
| సనత్‌నగర్ | 6 |
| సికింద్రాబాద్ | 7 |
| సికింద్రాబాద్-కంటోన్మెంట్ | 1 |
| యాకత్‌పుర | 4 |
| | 88 |

#### మేడ్చల్-మల్కాజిగిరి

| నియోజకవర్గం | కేటాయించిన వాహనాలు |
|---|---|
| మల్కాజిగిరి | 10 |
| ఉప్పల్ | 8 |
| కుత్బుల్లాపూర్ | 10 |
| కూకట్‌పల్లి | 9 |
| | 37 |
| **రంగారెడ్డి జిల్లా** | |
| ఎల్బీనగర్ | 16 |
| రాజేంద్రనగర్ | 7 |
| శేరిలింగంపల్లి | 12 |
| | 35 |
| **సంగారెడ్డి జిల్లా** | |
| పటాన్‌చెరు | 2 |

## బాధ్యతగా పనిచేయండి : ఎండీ దానకిశోర్



జలమండలికి 162 సిల్ట్ కార్టింగ్ వాహనాలు కావాలని మంత్రి కేటీఆర్ వద్ద ప్రతిపాదించినప్పుడు వాటిని దళితబంధు పథకం కింద అందించాలని సూచించారని జలమండలి ఎండీ దానకిశోర్ సూచించారు. దళితబంధు పథకంతో సీఎం కేసీఆర్ దళిత పక్షపాతి అని నిరూపించుకున్నారని కొనియాడారు. ఈ వాహనాల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులే డ్రైవర్, సిబ్బంది అయితే వారికి నిర్వహణ ఖర్చులు పోను నెలకు రూ. 97 వేల ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. కార్మికులు సురక్షితంగా పని చేసేందుకు రూ. 3వేల విలువ గల భద్రతా పరికరాల్ని అందిస్తామని తెలిపారు. ఇప్పటికే వీరికి రెండు రోజులు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ వాహనాల ద్వారా హైదరాబాద్ నగర ప్రజలకు పారిశుద్ధ్య సేవలు మరింత మెరుగ్గా అందుతాయని ఆశిస్తున్నామన్నారు. కార్మికులు విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసి బోర్డుకు, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ఎండీ ఆకాంక్షించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌కి ఈ సందర్భంగా ఎండీ దానకిశోర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



ఐఐసీటీ క్యాంపస్‌లో స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహిస్తున్న సైంటిస్టులు

## ఐఐసీటీలో స్వచ్ఛతా సేవా కార్యక్రమం

సిటీబ్యూరో, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ) : హబ్సీగూడలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో సోమవారం స్వచ్ఛతా సేవా కార్యక్రమం నిర్వహించారు. ఐఐసీటీ సైంటిస్టులు, సిబ్బంది, స్కాలర్లు కలిసి క్యాంపస్ ప్రాంగణంలో చెత్తను తొలగించారు. క్యాంపస్ పరిధిలో పేరుకుపోయిన చెత్తచెదారం తొలగించి, పరిసరాలు, పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను వివరించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లుగా ఐఐసీటీ వర్గాలు పేర్కొన్నాయి.

#### వందేభారత్‌లో..

సికింద్రాబాద్–విశాఖపట్నం రైల్వే స్టేషన్ల మధ్య నడిచే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఎస్‌సీఆర్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛతా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా '14 నిమిషాల అద్భుతం' పేరుతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 10వ నంబర్ ప్లాట్‌ఫారంలో సోమవారం మధ్యాహ్నం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందేభారత్‌కు చెందిన 16 కోచ్‌లను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

సిటీబ్యూరో, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ) : దేశంలోని 13.50 లక్షల మంది ఏజెంట్ల సంక్షేమం, హక్కుల కోసం బీఎంఎస్ గిరీశ్ చంద్ర ఆర్య, హిరణ్మయి పాండ్య ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరామని భారతీయ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ సంఘ్ ఆలిండియా జనరల్ సెక్రటరీ జె.వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెంట్లకు గ్రాట్యుటీ 5లక్షలు పెంచాలని విన్నవించారు. గ్రూప్ టర్మ్ ఇన్సూరెన్స్ రూ.1.50 లక్షల వరకు పెంచాలని, టెర్మినేట్ అయిన ఏజెంట్లకు తిరిగి పునరుద్ధరణ సదుపాయం వంటి సౌకర్యాలు సాధించామని చెప్పారు. మెడిక్లెయిమ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్‌ను పెంచే విషయాలపై పలు తీర్మానాలు ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించనున్నట్లు తెలిపారు.

## 200 పైగా అఫిలియేటెడ్ కాలేజీలలో నాణ్యమైన బోధన

### జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు

సిటీబ్యూరో, అక్టోబర్ 2(నమస్తే తెలంగాణ) : జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 200 పైగా ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ అఫిలియేటెడ్ కాలేజీలలో నాణ్యమైన విద్యా బోధనకు యూనివర్సిటీ అధికారులు ఎంతో కృషి చేస్తున్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్‌ఈ)తో పాటు ఈసీఈ, సివిల్, మెకానికల్, ఈఈఈ వంటి పలు రకాల కోర్సులతో పాటు డేటాసైన్స్, ఏఐఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ, వంటి ఎమర్జింగ్ టెక్నాలజీ కోర్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ మేరకు అఫిలియేటెడ్ కాలేజీలు, అటానమస్ కాలేజీల ఆధ్వర్యంలో పలు రకాల సెమినార్లు నిర్వహిస్తూ, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్‌లు నిర్వహిస్తున్నారు. ఐటీ సంస్థలు, నిర్మాణ సంస్థలు, మ్యానుఫాక్చరింగ్‌తో పాటు మార్కెటింగ్, బ్యాంకింగ్, హార్డ్‌వేర్, మేనేజ్‌మెంట్ వంటి పలు రకాలలో నిష్ణాతులుగా విద్యార్థులను తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలేజీలు నిర్వహిస్తున్న జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు యూనివర్సిటీలు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వంటి పలు విద్యా సంస్థలు సహకారం అందిస్తున్నాయి. ఇదే స్ఫూర్తిగా రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలలో బ్రాంచ్‌ల వారీగా అంటే ఫిజిక్స్, కెమెస్ట్రీ, గణితం, మేనేజ్‌మెంట్, కామర్స్, లా వంటి విభాగాలు, అంశాల వారీగా సదస్సులు నిర్వహించి, ఆయా విద్యార్థులకు, అధ్యాపకులకు, పరిశోధన విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్‌పై సంపూర్ణ అవగాహన కల్పిస్తున్నారు. దీనికి కొనసాగింపుగానే జేఎన్‌టీయూ, ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రతి వారం ఏదో ఒక అంశంపై సదస్సు నిర్వహిస్తున్నారు. అయితే ఈ అవకాశాలను విద్యార్థులు, అధ్యాపకులు సద్వినియోగం పరుచుకోవాలని యూనివర్సిటీ అధికారులు సూచిస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | :9182777710 | ఉప్పల్ | :9182777697 |
| అమీర్‌పేట్ | :9182777684 | సికింద్రాబాద్ | :9182777694 |
| చిక్కడపల్లి | :9182777709 | కంటోన్మెంట్ | :9182777695 |
| చార్మినార్ | :9182777275 | కుత్బుల్లాపూర్ | :9182777682 |
| రాజేంద్రనగర్ | :9182777210 | కూకట్‌పల్లి | :9182777681 |
| ఎల్.బి.నగర్ | :9182777707 | శేరిలింగంపల్లి | :9182777746 |
| మలక్‌పేట్ | :9182777693 | తార్నాక | :9182777697 |
| మహేశ్వరం | :9182777703 | మల్కాజ్‌గిరి | :9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857